ప్రజల అండతో ఎంపీగా విజయం సాధిస్తా



దానం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేత మహ్మద్ ముస్తఫా అలీ



వడ్డెరసంఘం నేతల మద్దతు కోరుతున్న దానం నాగేందర్

● ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్

బర్కత్‌పుర, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల అండతో ఎంపీగా విజయం సాధిస్తానని, దీనిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డుకోలేవని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. శనివారం అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేత మహ్మద్ ముస్తఫా అలీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు దానం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, సికింద్రాబాద్ ఎంపీగా బీజేపీ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నా అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి కోసం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పులి జగన్, నారాయణస్వామి, నాయకులు లక్ష్మణ్‌యాదవ్, భావి ధన్‌రాజ్, సుదర్శన్ తోపాటు కాంగ్రెస్‌లో చేరిన వారిలో నవాజ్, ముబాసీర్, అక్బర్, ఇమ్రాన్, అమిద్, తౌఫిక్ తదితరులు ఉన్నారు.



ప్రేమ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న దానం నాగేందర్, వీహెచ్ తదితరులు

వడ్డెర సంఘం మద్దతు కోరిన దానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ శనివారం వడ్డెర సంఘం నేతలను కలిసి వారి కుల మద్దతు కోరారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వడ్డెర్ల ఆత్మగౌరవ భవన ట్రస్టు చైర్మన్ జెరిపేటి సత్యనారాయణరాజు, వైస్‌చైర్మన్ ఎత్తరి అంతయ్య సీనియర్ నాయకులు జె రాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని వడ్డెర్ల మద్దతు సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అంబర్‌పేటలోని ఓ టిఫిన్ సెంటర్‌లో బండ సూరీతో కలిసి అల్పాహారం ఆరగిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్
- బర్కత్‌పుర, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి)



జూబ్లీహిల్స్ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని శనివారం ఫిలింనగర్ 18బస్తీల అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మామిడి నర్సింగరావు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలని సీఎం సూచించారు.
- బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి)

డీసీపీ ఆకస్మిక తనిఖీ

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన శనివారం రికార్డులను పరిశీలించి, సిబ్బంది పనితీరుపై ఆరాతీశారు. ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల వత్తిళ్లకు తలొగ్గకుండా విధులు నిర్వహించాలని, అందరితో సమన్వయంగా ఉండాలన్నారు. పక్షపాతం చూపి విధులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.



రెహ్మత్‌నగర్‌లోని శ్రీరామ్‌నగర్ బస్తీ బీఆర్ఎస్ నాయకురాలు కల్లెడ్ల పద్మజ శనివారం కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి)

మద్యం మత్తులో సోదరుల మధ్య గొడవ

● ఒకరి మృతి

బంజారాహిల్స్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో సోదరుల మధ్య జరిగిన గొడవలో తమ్ముడు కిందపడి స్పృహ కోల్పోయాడు. ఆస్పత్రికి తరలించేలోగా మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. కొడంగల్ సమీపంలోని దామరగిద్ద మండలం లోకుర్తి గ్రామానికి చెందిన శాంతయ్య దినసరి కూలి. భార్యాపిల్లలతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్-51 గురుబ్రహ్మనగర్‌లో నివాస ముంటున్నాడు. ఇతడితో గొడవ జరగడంతో పదిహేను రోజుల క్రితం భార్యాపిల్లలు స్వగ్రామానికి వెళ్లారు. రెండు రోజుల క్రితం విడుదలైన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో తన కుమారుడికి 480 మార్కులు రావడంతో ఈ నెల 25న శాంతయ్య సోదరుడు చిన్నమాణిక్యంతో కలిసి ఇంటి వద్ద పార్టీ చేసుకున్నాడు. తండ్రికి సంబంధించిన విషయంలో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణపడ్డారు. ఈ క్రమంలో శాంతయ్య కిందపడటంతో స్పృహ కోల్పోయాడు. బస్తీవాసులు జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయం బయటకు పొక్కకుండా కుటుంబసభ్యులు శాంతయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువెళ్లారు. చిన్నమాణిక్యం దాడి చేయడం వల్లే శాంతయ్య చనిపోయాడని మృతుడి బావమరిది ఆశప్ప జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చిన్నమాణిక్యంపై పోలీసులు హత్య కేసు నమోదు చేశారు.

ఫ్రెండ్ వద్దకు వెళ్లొస్తానని మహిళ అదృశ్యం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): ఫ్రెండ్ వద్దకు వెళ్లొస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యమైంది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కల్యాణ్‌నగర్‌కు చెందిన నాగరాజు ప్రైవేట్ ఉద్యోగి. ఆయనకు 2010లో కేటీ అంజలి అనే మహిళతో వివాహమైంది. వీరికి నందగోపాల్, లోకేష్‌కుమార్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈనెల 21న రాత్రి భార్యాభర్తల మధ్య చిన్నగొడవ జరిగింది. 22న నాగరాజు యథావిధిగా పిల్లలను బడిలో వదలడానికి వెళ్లాడు. ఈ సమయంలో అంజలి సఫిల్‌గూడలోని తన ఫ్రెండ్ ఇంటికి వెళ్లొస్తానని అత్తగారితో చెప్పి వెళ్లింది. సాయంత్రమైనా రాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుంది. ఆమె స్నేహితురాలు జ్యోతికి, గద్వాల్‌లోని అత్తగారింటికి ఫోన్ చేస్తే అక్కడికి కూడా రాలేదని తెలిపారు. 26వ తేదీ భర్తకు తను హైదరాబాద్‌లోనే హాస్టల్‌లో ఉంటున్నానని వాయిస్ మెస్సేజ్ పెట్టింది. ఫోన్ చేస్తే తీయడం లేదు. నాగరాజు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు నిఘా పెట్టారు. శుక్రవారం రాత్రి మధురానగర్ మెట్రో స్టేషన్ వద్ద గంజాయి అమ్ముతున్నట్టు తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. అక్కడ బొండాల సత్యసాయి అలియాస్ సత్య అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అతడిని వద్దకు వెళ్తుండగా పారిపోయేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా నిజం ఒప్పుకొని మధురానగర్‌లో నివాసముంటున్నట్టు చెప్పాడు. అతడి వద్ద 2కిలోల గంజాయి, వెయింగ్ మిషన్, ల్యాప్‌టాప్, మినీ ప్రింటర్, సీలింగ్ దారం, కార్డు బోర్డు, క్యాండిల్, అగ్గిపెట్టే తదితర సామగ్రి దొరికాయి. అవసరమన వారికి గంజాయి విక్రయిస్తుంటానని పోలీసులకు తెలిపాడు. అతడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

ఎక్స్‌కవేటర్ ఢీకొని ఉల్లిగడ్డ వ్యాపారి దుర్మరణం

అంబర్‌పేట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): బతుకుదెరువు కోసం తెల్లవారుజామున తోపుడు బండిపై ఉల్లిగడ్డలు అమ్మడానికి వెళ్లిన ఓ చిరు వ్యాపారి ఎక్స్‌కవేటర్ ఢీకొని దుర్మరణం పాలైన సంఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం. అంబర్‌పేట న్యూఅంబేడ్కర్‌నగర్‌కు చెందిన మహ్మద్ జిలాని(56) తోపుడు బండిపై ఉల్లిగడ్డలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తాడు. శనివారం తెల్లవారుజామున తన కుమారుడు మహ్మద్ ఇస్మాయిల్‌తో కలిసి తోపుడుబండిపై ఉల్లి గడ్డలు అమ్మడానికి వెళ్లాడు. 5.30 గంటల సమయంలో జిందాతిలస్మాత్ నుంచి ఛేనెంబర్ వైపునకు రోడ్డు దాటుతుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన ఎక్స్‌కవేటర్(టీఎస్ 05 ఈపీ 6022) ఢీకొట్టింది. ఈ ఘటనలో తోపుడు బండి వెనుక వైపు ఉన్న మహ్మద్ జిలానికి తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని వెంటనే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎక్స్‌కవేటర్ డ్రైవర్ జార్ఖండ్‌కు చెందిన సమరుల్లా అన్సారీని అంబర్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

క్లినిక్‌లో యాంటీబయాటిక్స్ స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): క్లినిక్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన యాంటీ బయాటిక్స్‌ను ఔషధ నియంత్రణ సంస్థ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముషీరాబాద్ పరిధిలోని గాంధీనగర్‌లో ఓ క్లినిక్‌లో అక్రమంగా భారీ ఎత్తున్న యాంటీబయాటిక్స్ నిల్వ ఉంచారు. సమాచారం అందుకున్న అధికారులు ఆ క్లినిక్‌లో నిర్వహించిన దాడుల్లో యాంటీబయాటిక్స్, అనాల్జెసిక్స్, దగ్గు సిరప్‌లు, యాంటీ అల్సర్ డ్రగ్స్, యాంటీహైపెర్టెన్సివ్ తదితర మందులను నిల్వ ఉన్నట్లు గుర్తించారు. దాదాపు రూ. 90 వేల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఎక్కువ ఓటింగ్ శాతం నమోదైన కేంద్రంలో ఓటు వేసిన వృద్ధులు, దివ్యాంగులను సత్కరిస్తున్న అధికారులు

ఖైరతాబాద్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గత అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎక్కువ ఓటింగ్ శాతం నమోదైన బంజారాహిల్స్ దేవరకొండ బస్తీలోని పోలింగ్ కేంద్ర నంబరు 195లో ఓటు వేసిన వృద్ధులు, దివ్యాంగులను జీహెచ్ఎంసీ అధికారులు సత్కరించారు. శనివారం ఓటు హక్కుపై అవగాహన, చైతన్యంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు గత అసెంబ్లీ ఎన్నికల్లో 79.89 శాతం ఓటింగ్ నియోజకవర్గంలోనే ఎక్కువగా నమోదు కావడంతో దేవరకొండ బస్తీవాసులను అభినందించి పలువురిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ ప్రశాంతి మాట్లాడుతూ... ఖైరతాబాద్ నియోజకవర్గంలోని 245 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పోలింగ్‌కేంద్రాల్లో ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని అన్నారు.

ఓటరు స్లిప్‌ల పంపిణీ

ఖైరతాబాద్: ఖైరతాబాద్ అసెంబ్లీ పరిధిలో ఇంటింటికీ ఓటరు స్లిప్‌ల పంపిణీ వేగంగా కొనసాగుతోంది. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితా ప్రకారం స్లిప్‌లు అందజేసి ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ నియోజకవర్గంలో ఉన్న తెలంగాణ జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌కు సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి, ఖైరతాబాద్ జోనల్ అధికారి హేమంత్ బోర్ఖాడే, ఖైరతాబాద్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, సర్కిల్ 18 ఉప కమిషనర్ ప్రశాంతి, బూత్‌లెవల్ అధికారి శివకుమార్ ఆయన నివాసంలో ఓటరు స్లిప్‌లను అందజేశారు.



రాష్ట్ర జాయింట్ చీఫ్ అధికారి సర్ఫరాజ్ అహ్మద్‌కు ఆయన నివాసంలో ఓటరు స్లిప్ అందజేస్తున్న జెడ్‌సీ హేమంత్ భోర్ఖాడే, డీసీ ప్రశాంతి

చిచ్చరపిడుగు ఈ బుడతడు

● రెండున్నరేళ్లలోనే సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డు



సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డు, పతకంతో అభిరాం కొప్పారపు

ఖైరతాబాద్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): తనఅపారమైన మేథోశక్తి, వింటే గుర్తుంచుకునే గ్రహణ శక్తితో అంతర్జాతీయ స్థాయిలో సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డును దక్కించుకున్నాడు ఈ బుడతడు. రెండున్నరేళ్ల వయస్సులోనే కూరగాయలు, పండ్లు, అన్ని రంగులు. శరీరంలోని అవయవాల పేర్లు, వాతావరణ సంబంధిత విషయాలతో పాటు ఆల్ఫాబెట్లు, నంబర్లు, అన్ని బొమ్మల పేర్లతో పాటు సంస్కృత శ్లోకాలు, దేశాలు, వాటి రాజధానులు, అన్ని వాహనాల పేర్లను చెప్పి నాగ వెంకట అభిరామ్ కొప్పారపు అనే బాలుడు అబ్బురపరిచాడు. ఇంటర్నేషనల్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ వారి సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డు తరఫున ప్రతినిధులు ఆన్‌లైన్ ద్వారా బాబు మేథోశక్తిని గుర్తించి సర్టిఫికెట్, మెడల్‌ను అందజేశారు. బాలుడి తల్లి జయలక్ష్మి(గృహిణి), తండ్రి శంకర్(వ్యాపారవేత్త). వీరికృషి వల్లే బాలుడు ఈ ఘనతను సాధించాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

30న ప్రజా ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభ



సంస్మరణ సభ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న మాస్టర్, ప్రజా ఉద్యమ కళాకారుల వేదిక ప్రతినిధులు

పంజాగుట్ట, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాటం, శ్రీకాకుళం, జగిత్యాల జైత్రయాత్ర మొదలుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన వరకు సాగిన పోరాటంలో తమ ఆటపాటల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తూ నేల కొరిగిన అమర కళాకారులను తలుచుకోవడం మనందరి బాధ్యత అని వక్తలు అన్నారు. ప్రజా ఉద్యమ కళాకారుల వేదికతో పాటు మరో 36 సంఘాలు కలిసి ఈనెల 30న బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రజా ఉద్యమ అమర కళాకారుల మూడో సంస్మరణ సభ జరగనుంది. ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వేదిక వ్యవస్థాపకులు డోలక్ యాదగిరి, డాక్టర్ ఏ.యాదగిరి, విశ్వజన కళామండలి వ్యవస్థాపకుడు మాస్టర్, తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన సమితి అధ్యక్షుడు కె.సాయిరాం, తదితరులు సంస్మరణ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఉద్యమాల్లో అసువులు బాసిన అమర కళాకారుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాస్టర్ కోరారు.

గత ప్రభుత్వం అమర కళాకారులను పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం అయినా ఆదుకోవాలన్నారు. అమరులను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఆటపాట కార్యక్రమానికి వృత్తి, ఉద్యమ కళాకారులు, సాహితీ వేత్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని డోలక్ యాదగిరి కోరారు. ఈ సమావేశంలో కవి, రచయిత ఇంద్రవెల్లి రమేష్, భవన నిర్మాణ అసంఘటిత కార్మిక చైతన్య సంఘం వ్యవస్థాపకుడు జి.రత్నం, రెడ్ ఫ్లాగ్ సాంస్కృతిక విభాగం ప్రతినిధి కాశిం, దయన్న, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కిషన్‌రెడ్డిపై ఆరోపణలు అవాస్తవం

బంజారాహిల్స్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలేదని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి అన్నారు. 2019 నుంచి 2024 వరకు సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ చేపట్టిన పనులతో కూడిన కరపత్రాలను ఆయన శనివారం బంజారాహిల్స్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పంపిణీ చేశారు. దేశ వ్యాప్తంగా అందరూ మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో కూడా బీజేపీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. సికింద్రాబాద్ బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

కేవీబీఆర్ డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల అధికారులు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం డీఆర్‌సీ కేంద్రాన్ని ఎన్నికల అధికారులు పరిశీలించారు. శనివారం జనరల్ అబ్జర్వర్ సరోజ్ కుమార్(ఐఏఎస్) అధికారి స్టేడియంలో పరిస్థితులను పరిశీలించారు. స్టేడియంలో ముందుగా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. భద్రతా ఏర్పాట్లు సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఇఆర్‌ఓ, ఏఆర్‌ఓ, యూసుఫ్‌గూడ సర్కిల్ డీఎంసీ సేవా ఇస్లావత్, ఏఆర్‌ఓ, సికింద్రాబాద్ ఆర్‌డీఓ దశరథ్ సింగ్ రాథోడ్, ఏఆర్‌ఓ, ఖైరతాబాద్ తహసీల్దార్ నయీముద్దీన్, ఈఈ రాజ్‌కుమార్, ఏసీపీ రాణి, ఏఎంసీ కమల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

మాదాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో శనివారం నారాయణి నాట్యాలయ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. కళాకారులు పుష్పాంజలి, జతిస్వరం, అలరిపు, శబ్దం, పదవర్ణం, శివస్తుతి, కృతి, కీర్తనం, త్యాగరాజ కృతి, మొదలైన అంశాలను ప్రదర్శించారు. శిష్యులందరూ గురువర్యులు టీకే నారాయణికి ఫొటోకి పుష్పాలతో నృత్యార్పన చేశారు. ప్రముఖ గురువులు డాక్టర్ యశోద ఠాకూర్, డాక్టర్ విజయ్ పథలోత్, అన్నారావు ముఖ్య అతిథులుగా విచ్చేసి శతజయంతి వేడుకలో పాల్గొన్నారు. రిధిమా, అస్మిత, సోమా, ఉర్విజ, మాన్వి, నిర్విజ్ఞా, పార్వతి, శాన్వి, సహస్ర, హరిణి, భవ్య, మౌనిక, అనన్య జననిశ్రీ, హర్షిత, ఇషితా, సుషమ్న, అంకిత, భవ్య, స్వాతిక, వీరింద, శరణ్య, యోహాన, స్తుతి, ఐశ్వర్య, పియుషి, రుచిత ప్రదర్శించారు.



నృత్యం చేస్తున్న కళాకారులు

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. కాచిగూడ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుర్తు తెలియని వ్యక్తి(50) బుద్వేల్ - ఉందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతిచెందాడు. ఈఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రిజర్వేషన్లు ఇచ్చాకే ఎన్నికలు నిర్వహించాలి

పంజాగుట్ట, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాల నాయకులు, వక్తలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో విడుదల చేసిన బీసీ డిక్లరేషన్‌లోని హామీలను వెంటనే అమలు చేయాలని వారన్నారు. బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ అధ్యక్షతన శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన.. స్థానిక సంస్థలు-రిజర్వేషన్లు' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వివిధ కుల, ప్రజా సంఘాలు, ఓయూ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల ప్రచారంలోనే రిజర్వేషన్లపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. బీసీలంతా ఒక్కతాటిపైకి వచ్చి డిమాండ్లను సాధించుకోవాలన్నారు. బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయాన్ని అడ్డుపెట్టుకుని బీసీలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బీసీలు, నిరుద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు కారణమని జాతీయ ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు.



అభివాదం చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

సమావేశంలో ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు బి.కరుణాకర్, ఓయూ విద్యార్థి నాయకులు శ్రీకాంత్, ఎన్.మధు, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, బీసీ టైమ్స్ ఎడిటర్ సంగెం సూర్యారావు, హిందూ బీసీమహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్లు, మున్నూరుకాపు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు సర్దార్ పుట్టం పురుషోత్తం, బీసీ యునైటెడ్ ఫ్రంట్ పార్టీ అధ్యక్షుడు పాలూరు రామకృష్ణ, వివిధ సంఘాల నాయకులు పటేల్ వనజ, కరుణశ్రీ, మేక లలిత యాదవ్, కిరణ్ కుమార్, ఎ.మహేందర్, వెంకటరమణ, లక్ష్మణ్, న్యాయవాది రమేష్ యాదవ్, రాజేందర్‌యాదవ్, మహేష్ పాల్గొన్నారు.

ప్రజల అండతో ఎంపీగా విజయం సాధిస్తా



దానం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేత మహ్మద్ ముస్తాఫా అలీ



వడ్డెరసంఘం నేతల మద్దతు కోరుతున్న దానం నాగేందర్

● ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్

బర్కత్‌పుర, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల అండతో ఎంపీగా విజయం సాధిస్తానని, దీనిని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అడ్డుకోలేవని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. శనివారం అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేత మహ్మద్ ముస్తాఫా అలీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు దానం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, సికింద్రాబాద్ ఎంపీగా బీజేపీ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నా అంబర్‌పేట నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో సమగ్రాభివృద్ధి కోసం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వి.హనుమంతరావు, అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ సి.రోహిణ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పులి జగన్, నారాయణస్వామి, నాయకులు లక్ష్మణ్‌యాదవ్, భావి ధన్‌రాజ్, సుదర్శన్‌తోపాటు కాంగ్రెస్‌లో చేరిన వారిలో నవాజ్, ముబాసీర్, అక్బర్, ఇమ్రాన్, అమిద్, తౌఫిక్ తదితరులు ఉన్నారు.



ప్రేమ్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న దానం నాగేందర్, వీహెచ్ తదితరులు

వడ్డెర సంఘం మద్దతు కోరిన దానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ శనివారం వడ్డెర సంఘం నేతలను కలిసి వారి కుల మద్దతు కోరారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వడ్డెర్ల ఆత్మగౌరవ భవన ట్రస్టు చైర్మన్ జెరిపేటి సత్యనారాయణరాజు, వైస్‌చైర్మన్ ఎత్తరి అంతయ్య సీనియర్ నాయులు జె రాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని వడ్డెర్ల మద్దతు సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఉంటుందని స్పష్టం చేశారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అంబర్‌పేటలోని ఓ టిఫిన్ సెంటర్‌లో బండ సూరీతో కలిసి అల్పాహారం ఆరగిస్తున్న కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి దానం నాగేందర్

సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

● బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, పద్మారావునగర్, ఏప్రిల్, 27, (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో సికింద్రాబాద్ ఎంపీగా విజయం సాధించి బీఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం పద్మారావుకు మద్దతుగా సనత్‌నగర్ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రచారం నిర్వహించారు. బోయిగుబలో కేటీఆర్ పార్క్ వద్ద పార్టీ జెండా ఎగురవేసి ప్రచారం ప్రారంభించారు. బీఆర్ఎస్‌కు ఓటువేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను పద్మారావు కోరారు. గాంధీనగర్‌లో బన్సీలాల్‌పేట్ డివిజన్ పార్టీ కార్యాలయాన్ని పారంభించారు.



బన్సీలాల్‌పేట్‌లో ప్రచారం చేస్తున్న పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్

విజయపురి కాలనీలో...

చిలకలగూడ, ఏప్రిల్ 27, (ఆంధ్రజ్యోతి): పద్మారావు గౌడ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత విజయపురి కాలనీలో శనివారం ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పద్మారావు గెలవాలని పాదయాత్ర

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): పద్మారావు గౌడ్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలవాలని బీఆర్ఎస్ నాయకుడు పాదయాత్ర చేపట్టాడు. శనివారం ముషీరాబాద్‌కు చెందిన వినోద్‌కుమార్ ముషీరాబాద్ నియోజకవర్గం నాగమయ్యకుంట నుంచి కొమురవెల్లికి పాదయాత్రగా వెళ్లారు.

కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి: సారంగపాణి

బౌద్ధనగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నా రు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వారాసిగూడ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో పలువురు ముఖ్యనేతలు పాల్గొని మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు ప్రజలకు అందడం లేదన్నారు. బీజేపీని గెలిపిస్తే సికింద్రాబాద్ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

తార్నాకలో కావ్య కిషన్ రెడ్డి ప్రచారం

తార్నాక, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలల్లో బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించాలని కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి అన్నారు. శనివారం జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డితో కలిసి బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం తార్నాకలోని పలు కాలనీలు, అపార్ట్‌మెంట్‌లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓటును కమలం గుర్తుకు వేసి కిషన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.



అనధికారికంగా రైలు టికెట్లు విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకున్న భరత్‌నగర్ ఆర్పీఎఫ్ పోలీసులు

టికెట్లు రిజర్వేషన్ కౌంటర్‌లోనే తీసుకోవాలి

● భరత్‌నగర్ ఆర్పీఎఫ్ సీఐ మనోజ్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): రైల్వే ప్రయాణికులు అనధికారమైన టికెట్లు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని భరత్‌నగర్ రైల్వే స్టేషన్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భరత్‌నగర్ రైల్వే స్టేషన్‌తో పాటు సికింద్రాబాద్, లింగంపల్లి రైల్వే స్టేషన్ల సమీపంలో రిజర్వేషన్ సెంటర్ల వద్ద అనధికారికంగా అమాయకులైన ప్రయాణికులకు టికెట్లు ఇప్పిస్తామంటూ ఒక్కొక్క టికెట్‌కు అదనంగా వంద నుంచి రెండు వందలు తీసుకుని కొందరు సొంత ఐడీతో టికెట్లు బుక్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో భరత్‌నగర్, సికింద్రాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు రిజర్వేషన్ సెంటర్ల వద్ద భరత్‌నగర్ ఆర్పీఎఫ్ ఎస్సైలు బాలాజీ, విశేష్ కుమార్, కానిస్టేబుళ్లు కొందరు మాటు వేశారు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తే సొంత ఐడీతో టికెట్లను బుక్‌చేసి అమాయకులైన ప్రయాణికులకు ఇస్తున్నారని విచారణలో వెలుగులోకి వచ్చింది. ఇద్దరి నుంచి రూ.6150 విలువ చేసే ఈ టికెట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ప్రయాణికులు రైళ్లలో ప్రయాణం చేయాలంటే రిజర్వేషన్ కౌంటర్లలో ప్రయాణికుడి ఐడీతో టికెట్లు బుక్ చేసుకుని ప్రయాణం చేయాలన్నారు. ఈ ఏడాది 8 రైల్వే స్టేషన్ సెంటర్ల వద్ద అనాధికారంగా టికెట్లను విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశామని, ఇప్పటి వరకు రూ 2.80 లక్షల విలువ చేసే టికెట్లను స్వాధీనం చేసుకున్నాని తెలిపారు.



బాలుడిని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఎస్సై వెంకట్‌రెడ్డి

ఇంటి నుంచి పారిపోయిన బాలుడు

● చేరదీసిన ఆర్పీఎఫ్ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి పారిపోయి వచ్చిన ఓ బాలుడిని హైదరాబాద్ ఆర్పీఎఫ్ పోలీసులు చేరదీసి ప్రభుత్వ ఆశ్రమంలో చేర్పించారు. ఇన్‌స్పెక్టర్ కల్పన తెలిపిన వివరాల ప్రకా రం... రైల్వే స్టేషన్‌లో 17 ఏళ్ల బాలుడు ప్లాట్ ఫాం నంబర్ 1లో ఒంటరిగా నిలబడి ఉండ గా ఆ సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి మహిళా కానిస్టేబుల్ వైశాలి బాలుడిని చేరదీసి విచారించారు. తను తల్లిదండ్రుల నుంచి పారిపోయి వచ్చానని చెప్పడంతో బాలుడు మధ్యప్రదేశ్ పురాని ఇట్రాసీ పట్టణానికి చెందిన వాడిగా గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) అధికారులకు అప్పగించగా కాచిగూడలోని ఆశ్రిత హోంలో చేర్పించారు. బాలుడి తల్లిదండ్రులు వచ్చాక ఐడీ కార్డులను పరిశీలించి అప్పగించామని సీఐ తెలిపారు. నాలుగు నెలల్లో ఇప్పటికి 42 మంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి పారిపోయి హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చారని వీరిని ప్రభుత్వ హోంలో ఉంచామని చెప్పారు.

వేర్వేరు ప్రాంతాల్లో రెండు మృతదేహాలు లభ్యం



అడ్డగుట్ట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లో ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడని సమాచారం అందుకున్న గోపాలపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం... సికింద్రాబాద్ చిలకలగూడ ఎక్స్‌రోడ్‌లోని మెట్రో పిల్లర్ నంబరు సి-1157 వద్ద 50 ఏళ్ల వ్యక్తి బండరాళ్ల మధ్య చనిపోయాడని సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గౌడవెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో...



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రైల్వే స్టేషన్ సమీపంలో ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకొని మార్చురీకి తరలించారు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... గౌడవెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ప్లాట్ ఫాం నంబరు 2లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని 55 ఏళ్ల వ్యక్తి చనిపోయాడని సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీ తరలించారు. మృతుడి వివరాలు తెలియ రాలేదని పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తి ఆచూకీ తెలిస్తే సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాళ్లిద్దరూ కాదు.. నేనే లోకల్

● బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే జీరో
● కాంగ్రెస్‌కు వేస్తే హామీలు గల్లంతే
● మల్లాపూర్ బహిరంగ సభలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మల్లాపూర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ప్రజలను మోసం చేసేందుకు ఇద్దరు అభ్యర్థులు లోకల్ పేరుతో తిరుగుతున్నారని.. అసలైన లోకల్ నేనేనంటూ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఉప్పల్ అసెంబ్లీ పరిధిలో మల్లాపూర్ డివిజన్‌లో శనివారం రాత్రి జరిగిన రోడ్ షో అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. శాసనసభ ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్ కరీంనగర్‌లో హిందువులపై విమర్శలు చేస్తే ప్రతిఫలం చూశారన్నారు. రెండు రోజుల క్రితం భువనగిరిలో జరిగిన సభలో జైశ్రీరామ్ అంటే ఊగిపోతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే జీరోగా మిగిలిపోతుందని, అదే కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో ఇచ్చిన హామీలు మరిచిపోవాల్సిందేనని ఆరోపించారు. తెలంగాణతో ఈటలకు ఏం సంబంధం అని మాట్లాడే వ్యక్తులకు తన 24ఏళ్ల ఉద్యమ పోరాటం సాక్ష్యం అన్నారు. కరోనా సమయంలో 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజల ప్రాణాలు రక్షించుకున్నానని పేర్కొన్నారు. కాలుష్య రహిత పరిశ్రమలు ఉప్పల్ అసెంబ్లీ ప్రాంతంలో స్థాపించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. వీటితోపాటు ప్రధాని మోదీ మరోసారి అధికారం చేపట్టగానే ఐటీ కారిడార్‌గా రూపురేఖలు మార్చబోతున్నామని ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి, తాడురి శ్రీనివాస్ పాల్గొన్నారు.



మల్లాపూర్ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న మల్కాజ్‌గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్



కూకట్‌పల్లిలో జరిగిన ఐటీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

జవహర్‌నగర్, ఏప్రిల్, 27 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికలో బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ఇప్పటివరకు ఒక్క కొత్త పింఛన్ అయిన మంజూరు చేసిందా... కల్యాణలక్ష్మి పథకంలో లక్షా పదహారు వేలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు ఒక్కరికైన బంగారం ఇచ్చారా అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మల్కాజిగిరి బీజేపీ లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. జవహర్‌నగర్‌లో శుక్రవారం రాత్రి ఫైరింగ్ కట్టనుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు ఇచ్చిన హామీలు మరచిపోయారని మండిపడ్డారు. జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మరోసారి అబద్దాల సీఎం మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సానుభూతి కోసం ఎదురు చూస్తున్నారనీ ఎద్దేవా చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని ప్రజలను ఈటల కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, అధ్యక్షుడు కమల్ తదితరులు పాల్గొన్నారు.



గుంతల్లో సీసీ వేయిస్తున్న ఇన్‌స్పెక్టర్ మధుబాబు

ప్రమాదాల నివారణకు చర్యలు

తిరుమలగిరి ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రమాదాల నివారణకు తిరుమలగిరి పోలీసులు చర్యలు చేపట్టారు. విధులు నిర్వహించడమే కాదు సమాజ సేవకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇన్‌స్పెక్టర్ మధు బాబు ఆదేశాల మేరకు శనివారం తిరుమలగిరి చౌరస్తాలో సీసీ వేయించారు. గతంలో తిరుమలగిరి మిలిటరీ హాస్పటల్ వద్ద ఓ ఆయిల్ ట్యాంకర్ వెళ్లింది అందులో నుంచి ఆయిల్ రోడ్డు మీద పడి వాహన దారులు అదుపుతప్పి కింద పడిపోయారు. విషయం తెలుసుకున్న ఇన్‌స్పెక్టర్ మధుబాబు సిబ్బంది చేత ఆయిల్ మీద మట్టి వేయించారు. తిరుమలగిరిలో రోడ్డుపై ఉన్న డివైడర్ అడ్డదిడ్డంగా ఉంటే వాటిని సరి చేయించారు. ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

అడ్డగుట్ట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం అడ్డగుట్ట చంద్రయ్య హోటల్ వద్ద గులాబీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణను బంగారు తెలంగాణ తర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కిందన్నారు.



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ అధికారులు అడ్డగుట్ట డివిజన్‌లో ఇంటింటికి ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్‌లు పంచుతామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ సతీష్ కుమార్, సమీర్, రిసోర్స్ పర్సన్ రెహానా పాల్గొన్నారు.

-అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

హత్యాయత్నం కేసులో ఇద్దరు అరెస్ట్

● రైల్వేస్టేషన్‌లోనే హత్యకు కుట్ర

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో ఇద్దరిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన షేక్ ఆరీఫ్(28) నాందేడ్‌లో జిమ్ కోచ్. అదే ప్రాంతానికి చెందిన సయ్యద్ ఆష్ఫాక్(26) పెయింటర్. ఇద్దరు స్నేహితులు. వీరికి నాందేడ్‌లో ఉంటున్న జుబేద్‌తో పాత కక్షలు ఉన్నాయి. పలుసార్లు హత్య చేసేందుకు ప్రయత్నించగా విఫలమయ్యారు. ఈ నెల 19న జుబేద్ సికింద్రాబాద్‌కు రైలులో వస్తున్నాడన్న సమాచారం తెలుసుకున్న ఆరీఫ్, ఆష్ఫాక్‌లు వేర్వేరుగా సికింద్రాబాద్‌కు చేరుకున్నారు. హత్య చేసేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. తిరిగి జుబేద్ ఈ నెల 21న నాందేడ్‌కు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. ఇతడిని వెంటాడుతూ వచ్చిన ఆష్ఫాక్, ఆరీఫ్‌లు రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం.3 వద్ద డస్ట్‌బిన్‌లో ఉన్న కూల్ డ్రింక్ బాటిల్‌తో జుబేద్ తలపై కొట్టి పారిపోయారు. గమనించిన పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ నెల 27న ఆష్ఫాక్, ఆరీఫ్ నాందేడ్‌కు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వచ్చారు. సీసీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



వడ్డెరబస్తీలో ప్రజలతో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

మొక్కలు నాటి పేర్లు పెట్టండి: సుమతి

అడ్డగుట్ట, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): చెట్లను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరి కృషి అవసరమని యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ సుమతి అన్నారు. చెట్లను కాపాడాలి, ఇంటి ముందు మొక్కల్ని నాటి పేర్లు పెట్టండి కార్యక్రమంలో భాగంగా శనివారం యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తుకారాంగేట్ వడ్డెర బస్తీలో స్థానిక ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నీడను ఇచ్చే చెట్లను కొట్టివేయవద్దని, ఇంటి ముందు మొక్కలు నాటి వాటికి పేర్లు పెట్టాలని సూచించారు. మనకు నీడనిచ్చే చెట్లను నరికి వేయకుండా అడ్డుకోవాలని, గాలి మనకు ఎంతో అవసరమని సూచించారు. ప్రతి ఒక్కరు ఇంటి ముందు మొక్కల్ని నాటి ప్రతి రోజు నీళ్లు పోసి వీటికి కొత్త కొత్త పేర్లు మొక్కల్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ప్రజలు అండగా ఉండి గెలిపించండి

● బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు, పథకాలు నిలిపివేయడం తప్ప ఏం చేయడం లేదని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు. శనివారం మోండా డివిజన్‌లోని బస్తీలలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో ఉండే తన తండ్రి సాయన్న, చెల్లెలు లాస్యనందితను పోగొట్టుకున్న తమ కుటుంబానికి అండగా నిలవాలని ఓటర్లను కోరారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడతూ ఎంపీగా తనకు, ఎమ్మెల్యేగా నివేదితకు ఓటు గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు నర్సింహా ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, హరికృష్ణ, సుజన్ పాల్గొన్నారు.



మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

తిరుమలగిరి ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కంటోన్మెంట్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సెగ్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం తిరుమలగిరి జయలక్ష్మీ గార్డెన్స్‌లో కంటోన్మెంట్‌కు చెందిన పలువురు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో మైనంపల్లి హన్మంతరావు, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా మైనంపల్లి మట్లాడుతూ ఎన్నికల తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతామన్నారు. ఉప ఎన్నికల్లో శ్రీగణేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను, నాయకులను కోరారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో కంటోన్మెంట్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

హిందూ దేవాలయాల పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

● అన్నావజ్ఝుల సూర్యప్రకాష్

తార్నాక, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవాలయాల పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ బీజేపీ ధార్మిక పరిషత్ కన్వీనర్ అన్నావజ్ఝుల సూర్యప్రకాష్ అన్నారు. ఈ మేరకు శనివారం తార్నాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి పండుగలు ఇంతకుముందు జరుపుకోలేదా, ఇప్పుడు కొత్తగా జరుపుకుంటున్నామా అని హిందువుల మనోభావాలు దెబ్బతినేవిధంగా బహిరంగ సభల్లో వ్యంగంగా మాట్లాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. హిందూ దేవుళ్లపై భక్తి శ్రద్ధ ఉంటే వెంటనే దేవాలయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న ప్రియాంక శుక్లా, మధుకర్ నాయక్

వెస్లీ కళాశాలలో స్ట్రాంగ్ రూం పరిశీలన

సికింద్రాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక ఏర్పాట్లను అధికారులు శనివారం పరిశీలించారు. ఈవీఎంలు, ఇతర సామాగ్రి భద్రపరచిన సికింద్రాబాద్ వెస్లీ కళాశాల స్ట్రాంగ్ రూంను ఐఏఎస్ అధికారి (ఛత్తీస్‌ఘర్) ప్రియాంక, కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మదుకర్ నాయక్ తదితర అధికారులు పరిశీలించారు. ఉప ఎన్నికను ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.